క్లుప్తంగా

విద్యుత్ స్తంభం తొలగింపు



మల్లాపూర్: ఈనెల 3న సాక్షిలో ప్రచురించిన కథనానికి మల్లాపూర్ ట్రాన్స్‌కో ఏఈ వినీత్‌రెడ్డి స్పందించారు. గురువారం కుస్తాపూర్ ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో వంగి ఎర్తింగ్‌తో ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభాన్ని విద్యుత్ శాఖ సిబ్బందితో తొలగింపజేసి ప్రహరీ బయట ఏర్పాటు చేయించారు.

ఉచిత దహన సంస్కారాలు నిర్వహించాలి

జగిత్యాల: పురపాలక సంఘం ద్వారా నిరుపేదలకు ఉచిత దహన సంస్కారాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌కు భారత్ సురక్ష సమితి నాయకులు వినతిపత్రం అందజేశారు. పట్టణంలో నిరుపేద కుటుంబాలు చాలా ఉన్నాయని, వీరు మరణిస్తే దహన సంస్కారాలు నిర్వహించడానికి డబ్బుల్లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.

నిధులు మంజూరు చేయాలి

జగిత్యాలరూరల్: మోరపల్లి పద్మశాలీ సేవాసంఘ భవనానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ సంఘం నాయకులు గురువారం ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. మార్కండేయ పద్మశాలీ సేవాసంఘం అధ్యక్షుడు కొక్కుల గణేశ్, ఉపాధ్యక్షుడు గాజుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మాకేల నారాయణ, కోశాధికారి బొమ్మకంటి గంగాధర్, కార్యవర్గ సభ్యులు బొమ్మకంటి రాజన్న, కొక్కుల రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

చెక్కులు అందజేత

జగిత్యాలరూరల్: సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. గురువారం చల్‌గల్ గ్రామానికి చెందిన వేముల శిరీషకు రూ.54వేలు, పట్టణానికి చెందిన కోరుట్ల శేఖర్‌కు రూ.39వేలు, చిట్నేని ప్రతాప్‌కు రూ.42వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు.

డ్రగ్స్ రహిత సమాజం అందరి బాధ్యత

కథలాపూర్: డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం అందరి బాధ్యత అని ఎస్సై నవీన్‌కుమార్ అన్నారు. గురువారం కథలాపూర్‌లో పోలీస్ శాఖ, పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. గంజాయి, మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని విద్యార్థులు నినదించారు. మాస్టో హైస్కూల్ కరస్పాండెంట్ ఆకుల రాజేశ్, హెచ్‌ఎం రంజిత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నివారణపై అవగాహన

రాయికల్: వివేకవర్ధిని ఉన్నత పాఠశాలకు చెందిన ఎన్‌సీసీ విద్యార్థులు గురువారం అంతర్జాతీయ ప్లాస్టిక్ సంచి రహిత దినోత్సవం సందర్భంగా పట్టణంలోని వర్తక, వ్యాపారులకు ప్లాస్టిక్ కవర్ల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ కై రం సత్యం పాల్గొన్నారు.

ఎంపీడీవోకు సన్మానం

ఇబ్రహీంపట్నం: పంచాయతీరాజ్ శాఖలో ఉద్యోగం చేసిన వ్యక్తికి గుర్తింపు ఉంటుందని జెడ్పీ సీఈవో గౌతమ్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో చంద్రశేఖర్ విరమణ ఆత్మీయ సమ్మేళనం జరిగింది. 44 సంవత్సరాలు ఎలాంటి మచ్చ లేని ఉద్యోగిగా గుర్తింపు పొందిన వ్యక్తి చంద్రశేఖర్ అని అన్నారు. డీఆర్‌డీవో రఘువరన్ మాట్లాడుతూ.. ఎంపీవో, ఎంపీడీవో, డీఎల్‌పీవోగా చేసిన వ్యక్తి చంద్రశేఖర్ అని అన్నారు. ఎంపీవోలు, ఎంపీడీవోలు, కార్యదర్శులు, కారోబార్లు, ఉపాధి సిబ్బంది సన్మానించారు. డీపీవో మదన్‌మోహన్, డిప్యూటీ సీఈవో నరేశ్, ఎంపీవో రామకృష్ణ రాజు, తహసీల్దార్ వరప్రసాద్, ఇన్‌చార్జి ఎంపీడీవో రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ షాపుల్లో తనిఖీ

కొడిమ్యాల: మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లోని మెడికల్ షాపుల్లో డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఉపేందర్ ఆధ్వర్యంలో తనిఖీ చేశారు. మెడిసిన్ గడువు తేదీలు, మెడిసిన్ తయారీ కంపెనీ వివరాలు, ఇతర అంశాలను పరిశీలించారు.

ఎంపీడీవోకు వినతి

రాయికల్: ధర్మాజీపేట చెరువును ముదిరాజ్ కులస్తులు గ్రామసభలో తీర్మానం లేకుండా మత్స్య శాఖలో రిజిస్టర్ చేసుకున్నారని గురువారం గ్రామానికి చెందిన నాయకులు ఎంపీడీవో చిరంజీవికి వినతిపత్రం సమర్పించారు.

కార్యవర్గం ఎన్నిక

రాయికల్: బీజేపీ మండల అధ్యక్షుడు ఆకుల మహేశ్ గురువారం కార్యవర్గం ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా మోత్కూరు శ్రీనివాస్, వట్టిమల శ్రీనివాస్, ఉడుత రవీందర్, సంకోజి మహేశ్, ప్రధాన కార్యదర్శిగా బండారి సాయి రాజ్‌గౌడ్, కార్యదర్శులుగా సుంకిశాల సత్తయ్య, నల్లాల శేఖర్, గడ్డం సవిత్, మూడపెల్లి వేణు, కోశాధికారిగా చింత రాజేశ్ ఎన్నికయ్యారు.

జాతీయ మార్గం.. ఆహ్లాదభరితం



బుగ్గారం: ధర్మపురి నుంచి జగిత్యాల వెళ్లే జాతీయ రహదారి 63పై నేరెళ్ల నుంచి చిన్నాపూర్ వరకు రోడ్డుకిరువైపులా టేకు మొక్కలు ఏపుగా పెరగడంతో రహదారి పొడవునా పచ్చదనం పరచుకుంది. ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులకు ప్రయాణం ఎంతో ఆహ్లాదకరంగా ఉంటోంది. కొంతసేపు ఆగి ప్రకృతి అందాలను తిలకించి పులకించిపోతున్నారు. వెల్గొండ సమీపంలోని ప్రాంతం అటవీ ప్రాంతం కూడా కావడంతో పక్షుల కిలకిలరావాలతో, పచ్చని చెట్లతో మరింత ఉల్లాసకరంగా ఉంటుంది. దీంతో ప్రకృతి ప్రేమికులు అటవీ అందాలను ఆస్వాదించడానికి ఉత్సుకత చూపుతున్నారు. కొంతమంది సుదూర ప్రాంతాలకు ప్రయాణించే వారైతే ఇక్కడే తమ వాహనాలను నిలిపి భోజనాలు చేస్తూ ఇక్కడి ప్రకృతిని ఆస్వాదిస్తారు. వర్షాకాలం కావడంతో ఇక్కడి పచ్చదనానికి ముగ్ధులు కాని వారుండరు. చుట్టూ గుట్టలున్న అటవీ ప్రాంతం కావడంతో ఎంతోమంది కొద్దిసేపైనా సేదతీరకుండా ఉండలేరు. ఇక్కడ చిన్న కాలువ కూడా ప్రవహిస్తుండడంతో కొద్దిమంది వంటలు కూడా చేసుకొని వన భోజన ఆనందాన్ని పొందుతున్నారు.



కోరుట్ల రూరల్: బోనాలతో మహిళలు



కథలాపూర్: పాల్గొన్న గ్రామస్తులు

ఘనంగా పోచమ్మ బోనాలు

కోరుట్ల రూరల్: చిన్నమెట్‌పల్లి గ్రామంలో పోచమ్మ బోనాల పండుగ గురువారం ఘనంగా నిర్వహించారు. అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లి నైవేద్యం సమర్పించారు.

కథలాపూర్: ఇప్పపెల్లి గ్రామంలో గురువారం పోచమ్మ బోనాలు నిర్వహించారు. కుల సంఘాలవారీగా పోచమ్మకు బోనం తీసి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామస్తులు వన భోజనాలు చేశారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని పూజించినట్లు తెలిపారు.

మల్లాపూర్: మొగిలిపేటలో గురువారం మహిళలు బోనాలతో నల్ల పోచమ్మ తల్లికి పూజలు నిర్వహించారు. పోతురాజులతోపాటు గంగపుత్రుల గొల్లెం విన్యాసాలు అలరించాయి.



మొగిలిపేటలో..

నల్ల బ్యాడ్జీలతో నిరసన



నినాదాలు చేస్తున్న సిబ్బంది

మెట్‌పల్లి: మహబూబ్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి భాస్కర్‌పై అక్కడి వైస్ చైర్మన్ దాడికి పాల్పడడంపై పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ సిబ్బంది గురువారం కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ.. భాస్కర్‌పై దాడికి పాల్పడ్డ వైస్ చైర్మన్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. సూపర్‌వైజర్ వేముల హరికృష్ణ, సురేందర్, సతీశ్, ఎలిగేటి శ్రీనివాస్, నవీన్, విక్రమ్, వెంకటసాయి, శ్రీకాంత్ తదితరులున్నారు.

జిల్లా జడ్జిని కలిసిన పీపీ



న్యాయమూర్తికి పుష్పగుచ్ఛం అందిస్తున్న నర్సయ్య

జగిత్యాలజోన్: జిల్లా సబ్‌కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బిట్ల నర్సయ్య గురువారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.రత్న పద్మావతిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. సబ్ కోర్టులోని క్రిమినల్ కేసులు త్వరితగతిన పరిష్కరించేందుకు చొరవ చూపాలని జడ్జి సూచించారు. ఆయన వెంట న్యాయవాది రమేశ్, జూనియర్ మహిళా న్యాయవాదులు ఉన్నారు.

ఆర్టీసీ సేవలను వినియోగించుకోవాలి



బస్సు సేవలు ప్రారంభిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

మల్లాపూర్: హైదరాబాద్ వెళ్లేందుకు ప్రయాణికులు ఆర్టీసీ సేవలను వినియోగించుకోవాలని మాజీ జెడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద హైదరాబాద్‌కు వెళ్లే మెట్‌పల్లి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు సేవలను బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ ఇటీవల ఆర్టీసీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి మండల కేంద్రాల నుంచి హైదరాబాద్‌కు ఆర్టీసీ బస్సు సేవలను ప్రారంభించాలని కోరారన్నారు. ఎమ్మెల్యే విజ్ఞప్తి మేరకు ఆర్‌ఎం సానుకూలంగా స్పందించారని, మల్లాపూర్ మండల కేంద్రం నుంచి ప్రతిరోజు రాత్రి 8.45 గంటలకు హైదరాబాద్‌కు ఆర్టీసీ బస్సు నడుస్తుందని అన్నారు. ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ ముద్దం శరత్‌గౌడ్, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు బండి లింగస్వామి, నాయకులు కోమ్ముల జీవన్‌రెడ్డి, మ్యాకల సతీశ్, పెద్దిరెడ్డి లక్ష్మణ్, డబ్బా రమేశ్‌రెడ్డి, ఎదులాపురం శంకర్, తోట్ల భూమయ్య, ఉయ్యాల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

పోచమ్మ ఆలయానికి విరాళం



రాయికల్: భూపతిపూర్ గ్రామంలో పోచమ్మ పునఃప్రతిష్ఠ నిర్మాణానికి గ్రామ వాటర్ ప్లాంట్ సంఘం సభ్యులు రూ.20వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. అధ్యక్షుడు ఎల్లాల రాజేందర్‌రెడ్డి, కోశాధికారి కొమ్ము దిలీప్, రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

పేద యువతికి చేయూత

జగిత్యాలటౌన్: పేదింటి యువతి ఉన్నత చదువులకు జగిత్యాల సత్యసాయి సేవాసమితి అండగా నిలిచింది. సాయినగర్‌కు చెందిన మామిడాల చంద్రకళ కూతురు వెన్నెల ఇంజినీరింగ్ ఫీజు కట్టలేక చదువు కొనసాగించలేని పరిస్థితి నెలకొంది. ఆ కుటుంబం సత్యసాయి సేవాసంస్థను ఆశ్రయించారు. స్పందించిన సంస్థ కన్వీనర్ బట్టు రాజేందర్ సాయి భక్తుల సహకారంతో రూ.40వేలు గురువారం అందించారు.

కొడిమ్యాల: తిప్పాయిపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సీహెచ్ సత్యం పాఠశాలలో చదువుతున్న మోటం రిషిక అనే విద్యార్థిని పేరు మీద రూ.20వేలు స్థానిక పోస్టాఫీసులో డిపాజిట్ చేశారు. రిషిక తండ్రి చనిపోవడంతో తల్లి బీడీలు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తోందని తెలుసుకొని సాయం చేశారు.

మొక్కలు నాటే పనులు వేగవంతం చేయాలి



నర్సరీ పరిశీలిస్తున్న ఎంపీడీవో, ఈజీఎస్ ఏపీవో

సారంగాపూర్: వర్షాలు కురుస్తున్నందున మొక్కలు నాటే పనుల్లో వేగం పెంచాలని ఎంపీడీవో చౌడారపు గంగాధర్ సూచించారు. గురువారం మండల కేంద్రంలోని నర్సరీని ఈజీఎస్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. మండలంలోని 18 గ్రామాల్లో ఏర్పాటు చేసిన నర్సరీల్లో 2.25లక్షల మొక్కలను పెంచామని, ఇళ్లకు పూలు, పండ్ల మొక్కలు ట్రాక్టర్ల ద్వారా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈజీఎస్ ఏపీవో లత, పంచాయతీ కార్యదర్శి ప్రేమలత, టెక్నికల్ అసిస్టెంట్ శివ, ఫీల్డ్ అసిస్టెంట్ గంగాధర్ ఉన్నారు.

ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు నిర్వహించాలి



వినతిపత్రం అందిస్తున్న నాయకులు

సారంగాపూర్: మండల ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు తక్షణమే నిర్వహించాలని జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు మైలారపు లింబాద్రికి మండల నాయకులు, సభ్యులు గురువారం వినతిపత్రం అందజేశారు. మండల ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు నిర్వహించాల్సిన సమయం ఎప్పుడో గడిచిపోయిందని, అయినా ఎన్నికలు నిర్వహించడంలో తీవ్ర జాప్యం జరుగుతోందన్నారు. యాసాల మల్లికార్జున్, గంప శ్రీనివాస్, బొడ్ల వీరేశం ఉన్నారు.

ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి

గొల్లపల్లి: మల్టీజోన్ పోస్ట్ బదిలీలకు రెండేళ్ల నిబంధన తొలగించాలని, తమకు సొంత జిల్లాల్లో పని చేసే అవకాశం కల్పించాలని టీపీఎస్‌టీయూ జిల్లా అధ్యక్షుడు పోచంపెల్లి కొమురయ్య, ప్రధాన కార్యదర్శి మామిడిపల్లి శ్రీనివాస్‌రెడ్డి యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు చందూరి రాజిరెడ్డి వినతిపత్రం అందించారు. జీహెచ్‌ఎం పోస్టులను మల్టీజోన్ పోస్టుగా గుర్తించి మల్టీజోన్–1లోని 19 జిల్లాలు, మల్టీజోన్–2లోని 14 జిల్లాలకు కేటాయించారని, పదేళ్లుగా పీజీహెచ్‌ఎం పదోన్నతులు లేక స్కూల్ అసిస్టెంట్ క్యాడర్‌లోనే ఉద్యోగ విరమణ చెందారని గుర్తు చేశారు. కార్యక్రమంలో నాయకులు వేణుగోపాలారావు, రాజన్న, మధుపాల్, శ్రీనివాస్, వెంకటయ్య, రఘునందనాచారి, ప్రభాకర్, కృష్ణచారి, రాంప్రసాద్, లింగారెడ్డి, లచ్చయ్య, విజయ భాస్కర్‌రెడ్డి, శ్రీదీప్, జావిద్, మాధురి, సంధ్యారాణి పాల్గొన్నారు.

ఐదు సీట్లకు 325 మంది పోటీ

మల్యాల: మండలంలోని తాటిపల్లి బాలికల గురుకులంలో ఖాళీ సీట్ల భర్తీకి గురువారం నిర్వహించిన పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఆరోతరగతిలో రెండు, ఏడోతరగతిలో రెండు, ఎనిమిదో తరగతిలో ఒక సీటు భర్తీకి నిర్వహించిన పరీక్షకు 368 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారిలో 325 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. ఎంఈవో జయసింహారావు పరీక్షను పర్యవేక్షించారు. శుక్రవారం సాయంత్రం ఫలితాలు వెల్లడిస్తామని, ఎంపికైన విద్యార్థులకు ఫోన్ ద్వారా సమాచారం అందిస్తామని ప్రిన్సిపాల్ మానస తెలిపారు.

ప్రతీ ఒక్కరు మొక్కలు నాటాలి

కొడిమ్యాల: ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి వాటి సంరక్షణ చూసుకోవాలని ఎంపీడీవో స్వరూప అన్నారు. పూడూర్ జెడ్పీహెచ్‌ఎస్ స్కూల్‌తోపాటు కొడిమ్యాల మోడల్ స్కూల్‌లో వన మహోత్సవం సందర్భంగా మొక్కలు నాటారు.

ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం

ధర్మపురి: ఉపాధ్యాయుల కృషితోనే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగిందని మండల విద్యాధికారి సీతామహాలక్ష్మి అన్నారు. విద్యార్థుల సంఖ్య పెరగడంపై హర్షిస్తూ స్థానిక విద్యావనరుల కేంద్రంలో గురువారం ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.

ఈపాస్ ద్వారా ఎరువులు అమ్మాలి

ఇబ్రహీంపట్నం: ఈపాస్ ద్వారానే ఎరువులు, విత్తనాల అమ్మకాలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి రాజ్‌కుమార్ తెలిపారు. మండల కేంద్రంలోని ఎరువులు, విత్తనాల దుకాణాలను తనిఖీ చేశారు. ఎరువుల వివరాలు, స్టాక్ రిజిష్టర్లు, ఈపాస్ మిషన్‌లో ఎరువుల అమ్మకాల నమోదును పరిశీలించారు.

విద్య, వైజ్ఞానిక తరగతులను విజయవంతం చేయాలి

జగిత్యాల: విద్య, వైజ్ఞానిక తరగతులను విజయవంతం చేయాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు కుమార్ అన్నారు. యూనియన్ కార్యాలయంలో కరపత్రాలు ఆవిష్కరించారు. ఈనెల 12, 13ల్లో ఉమ్మడి జిల్లా కేంద్రంలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి తరగతులు నిర్వహిస్తున్నామని, ప్రతీ ఒక్కరు పాల్గొనాలన్నారు. అభిరాం, వినయ్, సాయి, కౌశిక్, శ్రీను పాల్గొన్నారు.

సన్మానం

మెట్‌పల్లి: ఇండియన్ టాలెంటెడ్ ఒలింపియాడ్ సంస్థ నుంచి బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డు అందుకున్న పట్టణానికి చెందిన మహర్షిని గురువారం లయన్స్ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు.



కథలాపూర్: తుర్తి గ్రామ శివారులో మద్దుల ఒర్రె వద్ద లోలెవెల్ కల్వర్టుతో వర్షాకాలం రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామస్తులు తెలిపారు. భారీ వర్షం కురిస్తే అంబారిపేట–తుర్తి గ్రామాల మధ్య ఒర్రె వద్ద ఉధృతంగా నీళ్లు పారి మూడు, నాలుగు రోజులు రాకపోకలు నిలిచిపోతున్నాయన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ చూపి హైలెవెల్ కల్వర్టు నిర్మిస్తే సమస్య తీరుతుందని అన్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
జగదీశ్వర్, పంచాయతీరాజ్ శాఖ ఏఈ, కథలాపూర్, సెల్ నంబర్: 9100853882

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9705346639, 9440061630, 9705346643

టీబీ ముక్త్ భారత్ విజయవంతం చేయాలి



ఆన్‌లైన్ నమోదుపై అవగాహన కల్పిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో

రాయికల్: టీబీ ముక్త్ భారత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాస్ కోరారు. గురువారం అయోధ్య గ్రామంలో ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. గ్రామాల్లో నిర్వహించిన శిబిరాల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. ముఖ్యంగా వర్షాకాలం ప్రారంభం కావడంతో సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, జ్వర సర్వేను పూర్తి చేయాలని ఆదేశించారు. వైద్యాధికారి సతీశ్‌కుమార్, హెచ్‌ఈవో సాగర్‌రావు, సూపర్‌వైజర్లు ఇల్లెందుల శ్రీనివాస్, మనికిడి శ్రీనివాస్, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ కార్యక్రమాలను వివరించడమే లక్ష్యం



సిరిపూర్‌లో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు తదితరులు

మల్లాపూర్: రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలలుగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గ్రామస్థాయి వరకు తీసుకెళ్లి ప్రజలకు వివరించాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు అన్నారు. గురువారం సిరిపూర్‌లో కాంగ్రెస్ మండల శాఖ ఆధ్వర్యంలో జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ నినాదంతో పలు కాలనీల్లో నాయకులు, కార్యకర్తలతో కలిసి పాదయాత్ర చేపట్టారు. కిసాన్ జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతిరెడ్డి, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు నాయిని సురేశ్‌గౌడ్, మాజీ ఎంపీపీ నల్ల రాజన్న, మాజీ సర్పంచ్ నల్ల బాపురెడ్డి, మండల అధ్యక్షుడు పూండ్ర శ్రీనివాస్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ అంతడుపుల పుష్పలత, డైరెక్టర్ నల్ల శ్రీనివాస్, నాయకులు గడ్డం మైపాల్‌రెడ్డి, గొండ రాజేందర్, కోటగిరి ఆనంద్, సోమ నాగార్జునరెడ్డి, కోట సత్యం, గడ్డం లక్పతిరెడ్డి, పెంట శ్రీనివాస్, మిల్కా నవీన్, ఇప్ప శ్రీనివాస్, గడ్డం శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాలు పెంపొందించుకోవాలి



ఒప్పంద పత్రంతో ప్రిన్సిపాల్

జగిత్యాల: ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు నైపుణ్య అభివృద్ధి, ఉపాధి అవకాశాలు పెంపొందించుకునేందుకు టాటా కమ్యూనిటీ ఇనిషియేటీవ్స్ ట్రస్ట్ వారి టాటా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు ప్రిన్సిపాల్ రామకృష్ణ తెలిపారు. దీనికి సంబంధించిన ఒప్పంద పత్రం రాసుకున్నారు. స్వయం ప్రతిపత్తి గల ఈ కళాశాలలో విద్యార్థుల్లో ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు ఇలాంటి వాటితో ఒప్పందం కుదుర్చుకోవాలన్నారు. 42 రోజులపాటు సాగే ఈ శిక్షణలో విద్యార్థులకు ఉచిత భోజనం, హాస్టల్ వసతి ఉంటుందని చెప్పారు. అధ్యాపక బృందం పాల్గొన్నారు.

సైన్స్, టెక్నాలజీపై ఆసక్తి పెంచుకోవాలి



లక్ష్మీనారాయణను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

రాయికల్: నేటి విద్యార్థులు సైన్స్, టెక్నాలజీపై ఆసక్తి పెంపొందించుకోవాలని భూభౌతిక శాస్త్రవేత్త లక్ష్మీనారాయణ సూచించారు. గురువారం మూటపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఉపాధ్యాయులు బోధించిన పాఠాలను అర్థం చేసుకోవాలని, బట్టీ పట్టే విధానాన్ని మానుకోవాలని కోరారు. లక్ష్మీనారాయణను ఉపాధ్యాయులు సన్మానించారు. ఎస్‌ఎంసీ చైర్మన్ వనిత, తాజా మాజీ సర్పంచ్ బెక్కం తిరుపతి, ఉపాధ్యాయులు సుజాత, అంజుమబేగం, చందు, శేఖర్, ప్రియాంక, రాజ్‌కిరణ్ పాల్గొన్నారు.

సామూహిక అన్న ప్రాసన



అన్న ప్రాసన నిర్వహిస్తున్న అంగన్‌వాడీ టీచర్

వెల్గటూర్: వెల్గటూర్ అంగన్‌వాడీ కేంద్రం–3లో పోషణ పక్షంలో భాగంగా గురువారం సామూహిక అన్న ప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఆరు నెలల వయసు లోపున్న చిన్నారులకు తల్లి పాలు మాత్రమే ఇవ్వాలని, ఆరు నెలలు దాటిన పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రంలో ఇచ్చే బాలామృతంతోపాటు అదనపు ఆహారమివ్వాలని అంగన్‌వాడీ టీచర్ శంకరమ్మ తెలిపారు. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఎస్‌ఎం జయప్రద, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అభివృద్ధికి పెద్దపీట

మేడిపల్లి/కథలాపూర్: ఉమ్మడి మేడిపల్లి మండలంలో విప్ ఆది శ్రీనివాస్ గురువారం పర్యటించారు. గోవిందారం, మన్నేగూడెం, భీమారంలో అంగన్‌వాడీ భవనాలకు భూమిపూజ చేశారు. ఒడ్యాడ్‌లో పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశారు. 30మందికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. వేణుగోపాలస్వామి గుడి మరమ్మతుకు రూ.45లక్షల ప్రొసీడింగ్స్ అందించారు. అనంతరం వెంకట్రావుపేటలో ఏర్పాటు చేసిన జీర్స్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ అంగడి ఆనంద్ తన తండ్రి పేరిట చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. కథలాపూర్ మండలం సిరికొండలో రేణుక ఎల్లమ్మ ఆలయ అభివృద్ధికి రూ.50 లక్షలు, శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయం అభివృద్ధికి రూ.50 లక్షల ప్రొసీడింగ్ కాపీలు అందించారు.